క్లుప్తంగా

సీఎంను కలిసిన ఎమ్మెల్యే



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

తిరుమలగిరి : హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఏఎస్ఐ వెంకటయ్యకు ఎస్ఐగా పదోన్నతి



వెంకటయ్యకు బ్యాడ్జి అందజేస్తున్న ఎస్పీ

నాగారం : మండల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న వర్కాల వెంకటయ్య బుధవారం ఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ వెంకటయ్యకు ఉత్తర్వుల పత్రాన్ని అందజేశారు. ఆత్మకూర్(ఎస్) మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన వెంకటయ్య పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా చేరి అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ఎస్ఐగా పదోన్నతి పొందడం పట్ల స్టేషన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ప్రవీణ్



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

చివ్వెంల : మండల పరిధిలోని అక్కలదేవిగూడెం గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం గ్రామ కమిటీని ఎనుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా కొంగల ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా పడిశాల అనిల్, ప్రధాన కార్యదర్శిగా కొంగల సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర నాయకుడు ఎర్ర వీరస్వామీ మాదిగ వ్యవహరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంగల సతీష్, కొంగల రామలింగయ్య, రాజసింహ, సిరపంగి లింగస్వామి, మొల్గూరి సునిల్, బుచ్చిబాబు, కొంగల రామన్న, రవి, శ్రీమాన్, వినయ్, నవదీప్, ఉదయ్ పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదినం



కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ అనసూయ

తిరుమలగిరి : పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో చైర్‌పర్సన్ అనసూయ కేక్‌కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, గిలకత్తుల ప్రియలతారాము గౌడ్, సుంకరి జనార్దన్, రాపాక సోమేష్, లక్ష్మయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న కృపాకర్

సూర్యాపేట : పట్టణంలోని 45వవార్డు విద్యానగర్‌లో నివాసం ఉంటున్న పేద ముస్లిం కుటుంబం ఫయినుద్దీన్- రేష్మల కుమార్తె సీమ వివాహానికి ఖర్చుల నిమిత్తం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ బుధవారం రూ.10వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదింటి ముస్లిం కుటుంబంలో జరిగే వివాహానికి తనవంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుమలగిరి : మండలంలోని అనంతారం మోడల్‌స్కూల్‌లో 2025-26విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో 100సీట్లు, 7నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6వతేదీ నుంచి ఫిబ్రవరి 21వతేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 13న పరీక్ష ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

చివ్వెంల : మండలంలోని గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 20వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపై చేపట్టే సర్వేను వివిధ శాఖల సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ క్రిష్ణయ్య, ఏఓ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భూ భారతి (ధరణి) పోర్టల్‌లో వ్యవసాయ భూములుగా నమోదై, వ్యవసాయ యోగ్యం కాని భూములను ఈ నెల 16నుంచి 20వరకు గుర్తించనున్నట్లు తెలిపారు. 16న ఐలాపురం, చివ్వెంల, జి.తిర్మలగిరి, వట్టిఖమ్మంపహాడ్, రెవెన్యూ గ్రామాలు, 17న ఐలాపురం, చివ్వెంల, ఉండ్రుగొండ, వట్టిఖమ్మంపహాడ్, 18న గాయంవారిగూడెం, బి.చందుపట్ల, గుంపుల, తిమ్మాపురం, 19న కుడకుడ, బీబీగూడెం, గుంజలూరు, తుల్జారావుపేట గ్రామాల్లో సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్తించిన భూముల వివరాలను గ్రామ సభలో జనవరి 21నుంచి 24వరకు ప్రదర్శించి, చదివి వినిపించిన అనంతరం ఆమోదించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ యోగ్యం లేని భూముల్లో భాగంగా ఇల్లు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్ భూములు, లేఅవుట్, రోడ్డుగా మారిన భూములను గుర్తించనున్నట్లు తెలిపారు.



మద్దిరాల : ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

పెన్‌పహాడ్ : మండలంలో రైతు భరోసా పథకంపై నేటి నుంచి 20వతేదీ వరకు గ్రామాల్లో సర్వే చేపట్టనున్నట్లు తహసీల్దార్ లాలు బుధవారం తెలిపారు. ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, సాగుకు అనువుగా లేని భూములు, మైనింగ్, పరిశ్రమలు, గోదాములకు ఉపయోగిస్తున్న భూములను, రోడ్డుగా మారిన, రియల్ ఎస్టేట్ భూములను విచారణ చేసి తొలగించనున్నట్లు ఆయన తెలిపారు. అన్ని గ్రామాల్లో ఈ నెల 21నుంచి 24వరకు గ్రామసభలు నిర్వహించి సర్వే వివరాలను గ్రామస్తులకు వెల్లడిస్తామని తెలిపారు.

నేటి నుంచి గ్రామాల్లో రైతు భరోసా సర్వే

మద్దిరాల : నేటి నుంచి గ్రామాలలో రైతు భరోసాపై సర్వే నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి నాగయ్య, తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి గ్రామాలలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలపై సర్వే చేస్తారని తెలిపారు. నేటి నుంచి ఈ నెల 20వరకు ఈ సర్వే చేయనున్నట్లు తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఏఓ, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాల విడుదల

- సత్తా చాటిన సూర్యాపేట జిల్లా విద్యార్థులు

కాప్రా : హైదరాబాద్‌లో 2024 డిసెంబర్ 29న ఏపీ, తెలంగాణలోని 9వ, 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష నిర్వహించారు. డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల చేశారు. మొత్తం 214 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. 9వ తరగతిలో సూర్యాపేటకు చెందిన కొమ్ము కార్తికేయ మొదటి ర్యాంక్, వలుపుల వైష్ణవి(సూర్యాపేట) ద్వితీయ ర్యాంక్, రామరాజు వెంకట్ సాయి ప్రణవ(సూర్యాపేట) తృతీయ ర్యాంక్ సాధించారు. 10వ తరగతిలో సూర్యాపేటకు చెందిన యాతం ప్రజ్ఞరెడ్డి తృతీయ ర్యాంక్ సాధించారు. వారితో పాటు మొత్తం తెలుగు రాష్ట్రాల్లో 9వ తరగతిలో 19 ర్యాంకులు, 10వ తరగతిలో 18 ర్యాంకులు ప్రకటించారు. మొదటి ర్యాంక్ సాధించిన వారికి రూ.25 వేలు, ద్వితీయ ర్యాంక్ సాధించిన వారికి రూ.15వేలు, తృతీయ ర్యాంక్ సాధించిన వారికి రూ.10వేలు అందించనున్నారు. ఈ నగదు ప్రోత్సాహక బహుమతులు ఫిబ్రవరి 9న హైదరాబాద్‌లోని ఏఎస్‌రావునగర్‌లోని డాక్టర్ హోమి.జె.బాబా కమ్యూనిటీ హాల్‌లో విద్యార్థులకు అందించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

దుప్పట్లు పంపిణీ

సూర్యాపేట : పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తన కూతురితో కలిసి బుధవారం స్థానిక కొత్త బస్టాండ్‌లో వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. తనతండ్రి భిక్షమయ్య జ్ఞాపకార్థం చలితో ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ప్రభాకర్ తెలిపారు.

సభను జయప్రదం చేయాలి

నాగారం : మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో నేడు జరిగే ఉద్యమ కెరటం యానాల వీరారెడ్డి 34వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో యానాల వీరారెడ్డి స్మారక స్థూపం వద్ద వారు మాట్లాడారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

ఆత్మకూర్ (ఎస్) : గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడంతో ప్రజల్లో ఐకమత్యం, స్నేహభావం పెంపొందుతుందని ప్రముఖ డాక్టర్ రామ్మూర్తి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మంగళవారం ఆయన పాల్గొని బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, ఏఎస్ఐ దస్తగిరి, కాంగ్రెస్ అధ్యక్షుడు కోన అయోధ్యరాములు, బీఆర్ఎస్ నాయకులు గుండు లింగయ్య, బీజేపీ అధ్యక్షుడు బయ్య లింగయ్యయాదవ్, సామ వెంకట్‌రెడ్డి, భిక్షం, కోటేష్, భూపతి రాములు, జ్యోతి కర్ణాకర్, నిమ్మల వెంకన్న, గుండు వెంకన్న, సర్దార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : గట్టికల్లులో బహుమతులు అందజేస్తున్న డాక్టర రామ్మూర్తి యాదవ్

ఆత్మకూర్‌లో క్రికెట్ పోటీలు..

మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడారు. యువత చదువుతోపాటు ఆటల్లో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో గునిగంటి సతీష్, బట్టిపెల్లి శరత్‌చంద్ర, సోమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సతీష్, దాసరి పరమేష్ ఉన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

మద్దిరాల : మండల కేంద్రంలో మద్దిరాల యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఎల్లు అశోక్‌రెడ్డి, చామకూరి శ్రీనివాస్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో మొదటి బహుమతి పొందిన వారికి ఎల్లు అశోక్‌రెడ్డి రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా చామకూరి శ్రీనివాస్‌గౌడ్ రూ.3వేలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వల్లపు రమేష్, గజ్జి యాకయ్య, జక్కి కోటేష్, చామకూరి కిరణ్, రావుల సతీష్‌గౌడ్, మల్యాల భరత్, రాంపాక రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

అర్వపల్లి : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని రేఖ చారిటబుల్ వ్యవస్థాపకురాలు, జాతీయ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. తన స్వగ్రామమైన మండల పరిధిలోని అడివెంల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా రేఖ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించిన కబడ్డీ పోటీల విజేతలకు బుధవారం ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి పొందిన ఆవుల మహేష్ టీంకు రూ.10,016 ద్వితీయ బహుమతి గెలుచుకున్న బొర్ర గోపి టీంకు రూ.5,016, తృతీయ బహుమతి సాధించిన నోముల సాయి టీంకు రూ.3,016 నగదు బహుమతులతో పాటు షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్ది పద్మ, బొర్ర శైలేందర్, బోయిళ్ల తిరుమల్‌రావు, కలకోట్ల శైలేందర్, బంటు యాదగిరి, శతకోటి విద్యాసాగర్, వజ్జె రవి, బోయపల్లి సైదులు, పేరెల్లి ఉపేందర్, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎల్లు అశోక్‌రెడ్డి, చామకూరి శ్రీనివాస్



అర్వపల్లి : విజేతలకు నగదు బహుమతి, షీల్డ్ అందజేస్తున్న రేఖ

సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

- రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సద్దలచెరువు మినీట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వూర రాంమూర్తియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నేటితరం పిల్లలు, యువత సెల్‌ఫోన్లకు అలవాటు పడి మన సంప్రదాయాలు, ఆటలు, సనాతన ధర్మాన్ని మరిచిపోతున్నారని అన్నారు. సద్దల చెరువు మినీట్యాంక్ బండ్ ప్రాంతంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.5కోట్లతో సుందరమైన ప్రదేశంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షఫీవుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, శ్రీవిద్య కరుణాకర్, పటేల్ లావణ్య రమేష్‌రెడ్డి, వెలుగు సంతోషి, వాసవీ క్లబ్ జ్యోతి, ఫరూక్, నిమ్మల వెంకన్న, వల్దాసు దేవేందర్, ఉపేందర్, బైరబోయిన శ్రీనివాస్, నార్ల వాసు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



భానుపురి (సూర్యాపేట) : ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, తదితరులు

సూర్యాపేట : పట్టణంలోసంక్రాంతి పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇండ్ల ఎదుట రంగులతో ముగ్గులు వేశారు. అనంతరం చిన్నారులు, యువకులు, పెద్దలు పతంగులు ఎగురవేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని పతంగులు ఎగురవేశారు.

తిరుమలగిరి : మండలంలో సంక్రాంతి, కనుమ వేడుకలను మంగళ, బుధవారాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు గ్రామాల్లోకి రావడంతో సందడి నెలకొంది. మహిళలు పండుగ సందర్భంగా ప్రత్యేకంగా పిండి వంటల తయారీలో నిమగ్నమయ్యారు. వేకువజాము నుంచే తమ ఇళ్ల ముందే రంగు రంగులతో ముగ్గులు వేశారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉదయాన్నే మహిళలు తమ ఇళ్ల ఎదుట రంగులతో ముగ్గులు వేశారు. మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో చైతన్య యువజన మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీవైసీ సభ్యులు భాష్పంగు సునీల్, కోణకంచి వీరభద్రయ్య, ఎర్ర సుమన్, ఎర్ర కృష్ణ, బచ్చలకూరి శ్రీకాంత్, అశోక్, ఉపేందర్, రాజు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలో సంక్రాంతి, కనుమ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజులుగా మండలంలోని కొమ్మాల, కాసర్లపహాడ్, తిమ్మాపురం, పర్సాయపల్లి, బొల్లంపల్లి తదితర గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు తమ ఇళ్ల ఎదుట ముగ్గులు వేసి అందంగా అలంకరించారు. అలాగే చిన్నారులు గాలిపటాలతో సందడి చేశారు. అనంతరం ప్రజలు ఆయా గ్రామాల్లోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, కబడ్డీ నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వేకువజామున లేచి తమ ఇండ్ల ముందు వీధుల్లో రంగురంగుల రంగవల్లికలను అందంగా అలంకరించారు. ఆయా గ్రామాల్లోని భక్తులు దేవాయాలను సందర్శించి పూజలు చేశారు.

నూతనకల్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇండ్ల ముందు వీధుల్లో రంగురంగుల రంగవల్లికలను అందంగా అలంకరించారు. రంగవల్లుల మధ్యలో గొబ్బెమ్మలను ఉంచి సంక్రాంతి పండుగ ఆవశ్యకతను తెలియజేసే నవధాన్యాలను, రేగిపండ్లు, గరక, పిండిపూతను ఉంచారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సంక్రాంతి పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టి వాటిలో నవధాన్యాలను పోసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని గోరెంట్లలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎలిమినేటి సాయి ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసి గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు.



తిరుమలగిరిలో గంగిరెద్దుకు పూజలు



నాగారంలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు



సూర్యాపేట : ముగ్గులను ఎంపిక చేస్తున్న న్యాయనిర్ణేతలు



మద్దిరాల : గోరెంట్లలో ముగ్గుల పోటీలు..



చివ్వెంల : బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు



సూర్యాపేట : ముగ్గులను పరిశీలిస్తున్న నిర్వాహకులు

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



సూర్యాపేటటౌన్ : అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

సూర్యాపేటటౌన్ : రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్ వద్ద సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాహనదారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నాగారం : రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ ఎం.ఐలయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

అర్వపల్లి : వాహనచోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ కోరారు. రోడ్డు భద్రత ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక వైజంక్షన్‌లో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవర్లు విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని కోరారు. కార్యక్రమంలో పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

మద్దిరాల : సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమని ఎస్ఐ ఎం.వీరన్న అన్నారు. మండల కేంద్రంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం వాహనదారులకు సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, వాహనదారులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పలువురి చేరిక

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇరుగు యేసు, ఉపేందర్ తమ కుటుంబాలతో మంగళవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపెట కాశయ్య పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. న్యూడెమోక్రసీ పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగానే అనేక ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజా పోరాటాల పునాదిగా ఏర్పడిన న్యూడెమోక్రసీ దేశవ్యాప్తంగా అనేక పోరాటాల్లో పాల్గొందన్నారు. కార్యక్రమంలో నాయకులు యానాల సుధాకర్‌రెడ్డి, సంపెట కృష్ణమూర్తి, కాసం వీరయ్య, ఏశబోయిన లింగయ్య, పల్లేర్ల సోమయ్య, జి.శ్రీను, గోవర్ధన్, సైదులు, గణేష్, జానీ, వెంకన్న, లింగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

పాపన్న విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేత



చెక్కు అందజేస్తున్న బోయినపల్లి రేఖ

నాగారం : మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించనున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల గ్రామానికి చెందిన రేఖ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ బోయినపల్లి రేఖ బుధవారం గౌడ సంఘం నాయకులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాగారంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. సామాన్యగౌడ కుటుంబంలో పుట్టి, బహుజనులను ఏకంచేసి రాజ్యమేలిన మహావీరుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు జాజుల వీరయ్య, కన్నెబోయిన వెంకటభిక్షం, అక్కెనపల్లి వెంకన్న, క్రాంతి, గౌడ సంఘం నాయకులు అనంతుల వెంకటయ్య, అనంతుల యాదగిరి, సోమశేఖర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2003–2004లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు బుధవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం ఒకరినొకరు తమ తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే తమ తోటి స్నేహితురాలైన నిరుపేద కుటుంబానికి నిర్మలకు అందరూ కలిసి రూ.40వేలు, ఉపాధ్యాయురాలు పద్మావతి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, అప్పరావు, రవీందర్‌రెడ్డి, నారాయణ, సోమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అన్నారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో పదోతరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు బుధవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోని గతస్మృతులను నెమరవేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ఎగ్గడి రామనాథం, బోళ్ల సంజీవరెడ్డి, కర్నాటి శ్రీశైలం, సోమగాని వెంకట మహేశ్వర్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2005–06విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. అనంతరం గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నూతనకల్‌లో..



తుంగతుర్తిలో..